www.eenadupratibha.net

# ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్

## పేపర్ - I మోడల్ పేపర్

**No.of Questions: 150** **Marks: 150** **Time: 2.30 hrs**

## CHILD DEVELOPMENT AND PEDAGOGY

**1.** మోహిత్ అనే బాలుడు తను ఆడుకునే ఆట బొమ్మను నిద్రించే సమయానికి ముందు భద్రపరిచి, ఆ తర్వాత నిద్రిస్తే, పియాజె ప్రకారం ఈ బాలుడిలోని భావనను ఏ విధంగా చెప్పవచ్చు?

1) పదిలపరచుకునే భావనాభివృద్ధి 2) అవిపర్యయాత్మక భావన లోపం

3) ఏకమితి ఆలోచన 4) వస్తుస్థిరత్వ భావన ఏర్పడటం

**2.** బాలుడు తన బాధ్యతను గుర్తించి, సహజ నియమాలతో ఇతరుల ప్రమేయం లేకుండా పని చేయడం అనేది కోల్‌బర్గ్ ప్రకారం ఏ స్థాయిని తెలుపుతుంది?

1) సంప్రదాయ స్థాయి 2) పూర్వ సంప్రదాయ స్థాయి

3) ఉత్తర సంప్రదాయ స్థాయి 4) నియత సంప్రదాయ స్థాయి

**3.** తన అవసరాలను తీర్చే స్త్రీలందరినీ తల్లిగా భావించే బాలుడు వయసు పెరిగిన తర్వాత తన తల్లిని మాత్రమే అమ్మ అని గుర్తించడంలో దాగి ఉన్న వికాస నియమం ఏది?

1) వికాసం క్రమానుగతమైంది

2) వికాసం సంచితమైంది

3) వికాసం సాధారణం నుంచి నిర్దిష్టానికి సాగుతుంది

4) వికాసం వైయక్తిక భేదాలను చూపుతుంది

**4.** 'A mind that found itself' గ్రంథ రచయిత?

1) క్లిఫర్డ్ బీర్స్ 2) బెర్నార్డ్ 3) సిగ్మండ్ ఫ్రాయిడ్ 4) ఎరిక్‌సన్

**5.** ఏ దశలోని వారు 'వ్యక్తిపూజ' ప్రదర్శిస్తారు?

1) శైశవ దశ 2) బాల్య దశ 3) వయోజన దశ 4) కౌమార దశ

**6.** పరిపక్వతకు సంబంధించి సరికానిది ఏది?

1) అనువంశికతపై ఆధారపడుతుంది 2) జైవికంపై ఆధారపడుతుంది

3) తోటి స్నేహితులపై ఆధారపడుతుంది 4) అన్నీ

**7.** కింది పదాలను జతపరచండి.

i. డెజావు ఎ. ఫ్రెంచ్

ii. గెస్టాల్ట్ బి. జర్మన్

iii. పర్సోనా సి. లాటిన్

1) i-ఎ, ii-సి, iii-బి 2) i-బి, ii-సి, iii-ఎ 3) i-సి, ii-బి, iii-ఎ 4) i-ఎ, ii-బి, iii-సి

**8.** కింది ఏ పద్ధతి కార్యాకరణ సంబంధాన్ని కలిగి ఉంది?

1) పరిశీలనా పద్ధతి 2) ప్రయోగ పద్ధతి

3) వ్యక్తి అధ్యయన పద్ధతి 4) పరిపృచ్ఛ పద్ధతి



www.eenadupratibha.net

**9.** పాఠ్యాంశ బోధనలో ఉపాధ్యాయుడికి వైయక్తిక భేదాలు అనే అంశం ఏ రకంగా ఉపయోగపడుతుంది?

1) విద్యార్థులకు నిష్పక్షపాతంగా బోధించడానికి

2) విభిన్న విద్యార్థులకు విభిన్నంగా బోధించడానికి

3) ఉపాధ్యాయుడికి ఏ విధంగానూ అనుపయోగం

4) పైవన్నీ

**10.** గార్డెనర్ ప్రకారం క్రీడాకారుల్లో అధికంగా ఉన్న ప్రజ్ఞ ఏది?

1) వ్యక్తంతర్గత ప్రజ్ఞ 2) పరస్పర వ్యక్తి సంవేదనా ప్రజ్ఞ

3) శారీరకగతి సంవేదనా ప్రజ్ఞ 4) స్మృతి ప్రజ్ఞ

**11.** వైఖరి లక్షణం కానిది ఏది?

1) వైఖరులకు గతిశీలత లక్షణం ఉంటుంది

2) వైఖరులు అభ్యసనం ద్వారా ఏర్పడతాయి

3) వైఖరులను మాపనం చేయవచ్చు

4) వైఖరులు పుట్టుకతో వస్తాయి

**12.** సహజ సామర్థ్య అధ్యయనానికి మూలపురుషుడిగా ఎవరిని పేర్కొనవచ్చు?

1) టెర్మాన్ 2) సి.ఎల్. హల్ 3) గాల్టన్ 4) బినే

**13.** మూర్తిమత్వానికి సంబంధించి సరైంది ఏది?

1) మానసికపరమైంది 2) శారీరకపరమైంది

3) నైతికపరమైంది 4) అన్ని అంశాల కలయిక

**14.** వ్యక్తి మూర్తిమత్వాన్ని ప్రభావితం చేసే గ్రంథి ఏది?

1) పీయూష గ్రంథి 2) అధివృక్క గ్రంథి 3) కాలేయం 4) అవటు గ్రంథి

**15.** సతీష్‌కి హోమ్‌వర్క్ చేయడం ఇష్టం లేదు, ఉపాధ్యాయుడి వద్ద దెబ్బలు తినడం ఇష్టం లేదు. ఈ సందర్భంలో విద్యార్థిలోని సంఘర్షణ ఏది?

1) ఉపగమ – ఉపగమ సంఘర్షణ 2) పరిహార – పరిహార సంఘర్షణ

3) ఉపగమ – పరిహార సంఘర్షణ 4) ఏదీకాదు

**16.** బెల్స్ సర్దుబాటు శోధిత అనేది?

1) సహజ సామర్థ్య పరీక్ష 2) ప్రజ్ఞా పరీక్ష

3) మూర్తిమత్వ పరీక్ష 4) వైఖరి పరీక్ష

**17.** ఉద్యోగం సాధించిన వ్యక్తి మా ఊరికి చెందినవాడు అని గర్వంగా చెప్పుకుని, సంతృప్తి పడుతున్న వ్యక్తి ఉపయోగించుకుంటున్న రక్షక తంత్రం?

1) ఉదాత్తీకరణం 2) అంతర్లీనం 3) తదాత్మీకరణం 4) బౌద్ధీకరణం

**18.** ప్రశాంత్ అనే ఉపాధ్యాయుడు తన విద్యార్థికి ఒక ప్రశ్నావళిని ఇచ్చి, విద్యార్థి ఇచ్చిన ప్రతి సరైన ప్రతి స్పందనకు పునర్బలనం కల్పిస్తుంటే, స్కిన్నర్ ప్రకారం ఇది ఏ పునర్బలనం అవుతుంది?

1) నిరంతర పునర్బలనం 2) స్థిరనిష్పతి పునర్బలనం

3) స్థిరకాల వ్యవధి పునర్బలనం 4) చరశీల పునర్బలనం

**19.** మోహిత్ అనే విద్యార్థి పోలీస్ పట్ల ఉన్న భయాన్ని పోలీస్ జీప్ హారన్ శబ్దానికి కూడా వ్యక్తపరచడం అనేది పావ్‌లోవ్ ఏ నియమంగా చెప్పవచ్చు?

1) సామాన్యీకరణం
2) ఉన్నత క్రమ నిబంధనం
3) విచక్షణ
4) పునర్బలనం

**20.** అంతర్ దృష్టి అభ్యసనానికి సంబంధించి సరికానిది?

1) ప్రజ్ఞతో కూడిన సంక్షిప్త అభ్యసనం
2) వినూత్న సమస్యా పరిష్కార అభ్యసనం
3) అభ్యసనం అవసరం అంతగా లేనిది
4) అభ్యసనం నెమ్మదిగా జరుగుతుంది

**21.** కిందివాటిలో అభ్యసనా లక్షణం కానిది ఏది?

1) అభ్యసనం సార్వత్రికమైంది
2) అభ్యసనం సమ్మిళితం, సంపూర్ణం
3) అభ్యసనం ప్రక్రియ కాదు ఫలితం
4) అభ్యసనం పరిపక్వతపై ఆధారపడే ప్రక్రియ

**22.** ఒక విద్యార్థికి గులాబీ పువ్వును చూపిస్తే, ఆ పువ్వును తన స్నేహితురాలికి ఇచ్చినప్పుడు తన స్నేహితురాలు తనపై చూపిన ప్రేమ, స్నేహం గుర్తుకు రావడం ఏ రకమైన స్మృతి?

1) క్రియాత్మక స్మృతి
2) సంసర్గ స్మృతి
3) రెడెన్టిగ్రేటివ్ స్మృతి
4) దిమెనిక్స్

**23.** సంగీతంలో మంచి పరిజ్ఞానం ఉన్న విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా బాగా రాణించగలగడం ఏ రకమైన అభ్యసనా బదలాయింపు?

1) ధనాత్మక
2) శూన్య
3) రుణాత్మక
4) ద్విపార్శ్వ

**24.** జిలేబీ అనే పదం నేర్చుకున్న తర్వాత అర్పితకు మొదట నేర్చుకున్న గులాబీ అనే పదం గుర్తుకు రాకపోవడం?

1) దమనం
2) అమ్నీషియా
3) పురోగమన అవరోధం
4) తిరోగమన అవరోధం

**25.** విద్యార్థుల్లో ప్రకృతిని ప్రశంసించే అలవాటును అలవరచడానికి ఉపాధ్యాయుడు ప్రయత్నించాడు. ఇది ఏ అభ్యసనా రంగానికి సంబంధించింది?

1) భావావేశ
2) సంజ్ఞానాత్మక
3) మానసిక – చలనాత్మక
4) క్రియాత్మక

**26.** విద్యాహక్కు చట్టం – 2009 ప్రకారం స్థానిక ప్రభుత్వం విధి కానిది?

1) పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీ
2) ఉపాధ్యాయ ప్రమాణాలను రూపొందించడం
3) పాఠశాల క్యాలెండరు నిర్ణయించడం
4) వలస కుటుంబాల పిల్లలను బడిలో చేర్పించడం

www.eenadupratibha.net

**27.** సాధారణంగా ఉపాధ్యాయుడు బోధనాభ్యసన ప్రక్రియలో బోధనోపకరణం ప్రవేశపెట్టే దశ?

1) పూర్వ చర్యాదశ  2) పరస్పర చర్యాదశ

3) చర్యానంతర దశ  4) ఏదీకాదు

**28.** ఎన్.సి.ఎఫ్ – 2005 ప్రకారం భాష విద్య ఎవరి బాధ్యత?

1) తల్లిదండ్రులు  2) భాషోపాధ్యాయులు

3) పాఠశాల ఉపాధ్యాయులందరు  4) ఎవరూ కాదు

**29.** నిరంతర సమగ్ర మూల్యాంకనంలో ప్రాధాన్యం ఇవ్వని అంశం?

1) బహుళ రకాల మదింపు  2) క్రమబద్ధమైన ఫీడ్ బ్యాక్

3) ఏకకాల మదింపు  4) అన్నీ

**30.** ఏ రకమైన నాయకత్వంలో పిల్లలు చాలా నిర్లక్ష్యంగా తయారవుతారు?

1) ప్రజాస్వామ్య నాయకత్వం  2) నిర్దేశిక నాయకత్వం

3) అనుజ్ఞ నాయకత్వం  4) నిరంకుశ నాయకత్వం

## LANGUAGE - I (TELUGU)

**31.** తెలుగు పూలు శతక కర్త?

1) నార్ల వేంకటేశ్వరరావు  2) నార్ల చిరంజీవి

3) జంధ్యాల పాపయ్యశాస్త్రి  4) గుర్రం జాషువా

**32.** కొలను దేవరకు గొబ్బియల్లో యదుకుల స్వామికి గొబ్బియల్లో గేయ రచయిత?

1) అన్నమయ్య  2) క్షేత్రయ్య  3) త్యాగయ్య  4) కంచెర్ల గోపన్న

**33.** పురాణపండ సూర్య ప్రకాశ దీక్షితులను ఏమని పిలుస్తారు?

1) వాణిశ్రీ  2) విజయశ్రీ  3) కరుణశ్రీ  4) ఉషశ్రీ

**34.** 'ఆనందం' పాఠంలో సుశీల్, సునీత, సాగర్ తమ మిత్రులతో కలసి ఏ నాటకం వేశారు?

1) పరమానందయ్య శిష్యులు  2) హద్దులు – హద్దులు

3) పరోపకారం  4) గుశ్వం

**35.** ప్రకటన పాఠానికి ఇతివృత్తం ఏది?

1) సామాజిక చైతన్యం  2) శాంతి

3) మానవ సంబంధాలు  4) భాషాభిరుచి

**36.** పూరి అంటే అర్థం?

1) తినుబండారం  2) ఆహారం  3) గడ్డి  4) వస్త్రం

**37.** ద్వితీయా తత్పురుష సమాసానికి ఉదాహరణ?

1) జటధారి  2) ధనాశ  3) రాజపూజితుడు  4) మామిడి గున్న

**38.** విద్యార్జన పదాన్ని విడదీస్తే

1) విద్య + అర్జన  2) విద్యష + అర్జన

3) విద్యా + ఆర్జన  4) విద్యా + అర్జన

**39.** పిల్లల కోసం ఎవరు 'చిలుక చెప్పిన రహస్యం', 'మయూర కన్య' లాంటి రచనలు చేశారు?

1) నార్ల వేంకటేశ్వరరావు 2) నండూరి సుబ్బారావు
3) రావూరి భరద్వాజ్ 4) నండూరి రామ్మోహన్‌రావు

**40.** సి. నారాయణ రెడ్డి 'విశ్వంభర' కావ్యానికి ఏ సంవత్సరంలో జ్ఞానపీఠ్ అవార్డు లభించింది?

1) 1980 2) 1992 3) 1988 4) 1990

**41.** ఆయత పక్షతుండ అంటే?

1) ఆయన పక్షిశ్రేష్ఠుడు 2) ఆయన పక్షపాతి
3) పెద్దరెక్కలు కలవాడు 4) పెద్ద పక్షిని నేను

**42.** రైతు తెలివి పాఠంలో రామయ్య మూడో పంటగా దేన్ని వేశాడు?

1) వేరుశనగ 2) వరి 3) కందగడ్డ 4) చెరకు

**43.** నవరసాల్లో 'రౌద్రం' అంటే?

1) కోపం 2) ఆశ్చర్యం 3) భయం 4) జుగుప్స

**44.** కిందివాటిలో దేన్ని పీర్ల పండగ అంటారు?

1) రంజాన్ 2) బక్రీద్ 3) మొహరం 4) గుడ్‌ఫ్రైడే

**45.** 'త్వమేవాహం' కావ్యకర్త?

1) శ్రీశ్రీ 2) ఆరుద్ర 3) నారాయణరెడ్డి 4) జాషువా

**46.** 'ఎద' అనేది ఏ పదానికి వికృతి?

1) హృదయం 2) ఆకాశం 3) అవకాశం 4) ఎద్దు

**47.** 'వారిజ గర్భుడు' అనే పదానికి వ్యుత్పత్త్యర్థం?

1) శివుడు 2) సూర్యుడు 3) చంద్రుడు 4) బ్రహ్మ

**48.** 'దర్శనం' అనే పదానికి నానార్థం కానిది?

1) చూపు 2) కావ్యం 3) అద్దం 4) శాస్త్రం

**49.** ఊహాతీతం – ఇది ఏ సంధి?

1) అత్వ సంధి 2) గుణ సంధి 3) సవర్ణదీర్ఘ సంధి 4) ఇత్వ సంధి

**50.** సుకృతి అనేది ఏ గణం?

1) భగణం 2) సగణం 3) రగణం 4) నగణం

**51.** బోడోని గుడిసెలో బొచ్చోడు దాగున్నాడు ఈ పొడుపునకు విడుపు?

1) మామిడిపండు 2) కోడిగుడ్డు 3) కనుపాప 4) చందమామ

**52.** సంబోధన, ఆశ్చర్యం, సంతోషం, భయం మొదలైన పదాల తర్వాత ఉపయోగించే విరామ చిహ్నం?

1) ? 2) , 3) ! 4) .

**కింది అపరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.**

రాత్రిపూట ముఖ్యంగా చందమామ కనిపించని సమయంలో ఆకాశం వంక చూస్తే మనకు పుట్టలు పుట్టలుగా నక్షత్రాలు కనిపిస్తాయి. మన కళ్లతో ఎన్ని నక్షత్రాలు చూడగలం? అన్న ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పడం కష్టం. ఎందుకంటే ఈ విశ్వంలో కొన్ని

www.eenadupratibha.net

వేల కోట్ల నక్షత్రాలు ఉన్నప్పటికీ వాటిలో మన కంటికి కనిపించేవి కేవలం కొన్ని వందలు మాత్రమే. రాత్రంతా ఓపిగ్గా కూర్చొని లెక్కబెడితే, తెల్లారేసరికి కేవలం పదిహేను లేదా పదహారు వందల నక్షత్రాలను మాత్రమే లెక్కపెట్టగలరని అనుభవజ్ఞులు పేర్కొంటున్నారు.

**53.** పుట్టలు పుట్టలుగా అంటే?

1) అందంగా 2) చిక్కగా 3) ఎక్కువగా 4) తక్కువగా

**54.** ఈ పాఠ్యాంశంలో ఏ ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పడం కష్టం?

1) మన కళ్లతో ఎన్ని నక్షత్రాలను లెక్కపెట్టగలం?

2) రాత్రంతా ఓపిగ్గా కూర్చొని నక్షత్రాలను చూడగలమా?

3) మనం ఏ సమయంలో నక్షత్రాలను చూడగలం?

4) మన కళ్లతో ఎన్ని నక్షత్రాలను చూడగలం?

**55.** ఉపాధ్యాయుడు సమగ్రంగా బోధించడానికి కావలసింది?

1) ఉద్దేశాలు 2) లక్ష్యాలు

3) లక్ష్యాలు – స్పష్టీకరణలు 4) స్పష్టీకరణలు

**56.** వాచకాభివృద్ధి దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) పరిసరాలు 2) తల్లిదండ్రులు 3) గురువులు 4) పాఠశాల

**57.** ఆధునిక బోధనా పద్ధతిని అనుసరించి భాషాబోధన దేనితో ప్రారంభం కావాలని అధ్యయన శాస్త్రం చెబుతోంది?

1) లేఖనం 2) శ్రవణం 3) పఠనం 4) భాషణం

**58.** ఉపవాచకానికి మరో పేరు కానిది?

1) క్షుణ్నపఠన వాచకం 2) విస్తారపఠన వాచకం

3) పూరణ వాచకం 4) గౌణ వాచకం

**59.** జనరంజకమైన దృశ్యోపకరణాల్లో ఒకటి

1) పాఠ్యపుస్తకాలు 2) టీవీ 3) మెరుపు అట్టలు 4) కార్టూన్లు

**60.** చదువులో విద్యార్థుల వెనుకబాటుతనాన్ని నివారించి వారిని అభివృద్ధి చేయడానికి తోడ్పడే మూల్యాంకనం?

1) లోప నిర్ధారణ మూల్యాంకనం 2) నిరంతర రూపణ మూల్యాంకనం

3) సంకలన మూల్యాంకనం 4) ప్రాగుప్తీకరణ మూల్యాంకనం

## LANGUAGE - II (ENGLISH)

**61.** Choose the synonym for the word 'Pardon' from the alternatives given below.

1) Give 2) Punish 3) Forgive 4) Furnish

**62.** The negative feeling you get when you do something wrong is

A) Guilt B) Gilt

1) Only A 2) Only B 3) Either A or B 4) Both A & B

**63.** Choose the correct prefix to build the word. The meaning of word is given.

............ hold = look at or see something or somebody.

1) With 2) Up 3) Over 4) Be

www.eenadupratibha.net

**64.** Choose the word with correct spelling to fill in the blank.

Ashoka became ......... after he had won the war against Kalinga.

1) magnanimous  2) magananimus

3) magnanems  4) magnanemous

**65.** I can't ......... his unusual behaviour in this matter.

1) account for  2) ask after  3) call for  4) call at

**66.** Fill in the blank with appropriate modal verb. One ......... abide by the laws.

1) may  2) could  3) need  4) should

**67.** Choose the correct article for the following.

He is ......... European.

1) a  2) an  3) the  4) No article

**68.** Fill in the blank with suitable preposition.

I prefer coffee ......... tea.

1) with  2) to  3) in  4) 1 & 2

**69.** 'How' or 'What a' followed by the remainder of the sentence is a / an

1) Assertive sentence  2) Imperative sentence

3) Optative sentence  4) Exclamatory sentence

**70.** Hyderabad is the largest city in South India.

(the positive degree is .........)

1) No other city in South India is as large as Hyderabad

2) Some cities in South India are as large as Hyderabad

3) Very few cities in South india is as big as Hyderabad

4) 1 & 3

**71.** Keep your mouth shut, .........

Choose the right question tag to complete the sentence.

1) do you?  2) didn't you?

3) can't you?  4) aren't you?

**72.** Rani said to Ravi, "I will come to your house tomorrow".

The correct reported speech for the above sentence is

1) Rani told Ravi that she would come to his house the next day.

2) Rani said Ravi that she would come to his house the next day.

3) Rani told Ravi that she would come his house tomorrow.

4) 1 & 2

**73.** She will write a letter.

Which of the following is the passive form for the above sentence?

1) A letter is written to her

2) A letter is written by her

3) A letter will be written by her

4) Both 1 & 3

**74.** Choose the verb form that can be used in 'simple past tense'.

1) Talk 2) Talked 3) Is talking 4) Talking

**75.** She writes a letter.

The correct 'Yes or No' question of this sentence is.

1) Does she write a letter? 2) Did she write a letter?

3) Who writes a letter? 4) What does she write?

**76.** 'The night was perfectly calm.

The word 'perfectly' is a/ an

1) Verb 2) Noun 3) Adjective 4) Adverb

**77.** If I worked hard, I ......... in the examination. Choose the correct verb to complete the sentence.

1) would pass 2) will pass 3) would passed 4) Both 1 & 2

**78.** Although he is poor, he is honest.

The underlined word is

1) A co-ordinate conjunction 2) A subordinate conjunction

3) A phrase 4) Both 1 & 2

**79.** Choose the grammatically correct sentence.

1) I will come to your house yesterday.

2) I have been teaching since 2008.

3) I write a novel today.

4) Both 1 & 3

**80.** What is the tone of the given sentence?

'Would you please give me your pen?'

1) Formal 2) Informal 3) Semi formal 4) None of these

**Directions (Q.81 – 84):** Read the passage carefully and answer the questions that follow.

The last half my life has been lived in one of those painted epochs of human history during which the world is getting worse and past victories which had seemed to be definitive have turned out to be only temporary. When I was young, Victorian optimism was taken for granted. It was thought that freedom and prosperity would spread gradually through out the world by orderly process, and it was hoped that cruelty,

tyranny, and injustice would continually diminish. Hardly anyone thought of the 19th century as a brief interlude between past and future barbarism.

**81.** The author feels sad about the later part of his life because,

1) He was nostalgic about his childhood

2) The world had not become prosperous

3) The author had not won any further victories

4) The world was painfully disturbed during that period of time

**82.** The victories of past

1) Brought permanent peace and prosperity

2) Ended cruelty, tyranny and injustice

3) Proved to be temporary events

4) Filled men with a sense of pessimism

**83.** The word 'definitive' used in the passage means

1) Defined 2) Final 3) Temporary 4) Incomplete

**84.** During the Victorian age people believed that

1) Strife would increase

2) There would be unlimited freedom

3) Wars would be fought on an bigger scale

4) Peace would prevail and happiness would engulf the whole world

**85.** Learning a language is a

1) Gradual process 2) Fast process

3) Instant process 4) None

**86.** The unit of teaching in direct method is

1) Word 2) Sentence 3) Phrase 4) None

**87.** 'Role Play' is an activity for promoting.

1) Speaking 2) Listening

3) Reading 4) Listening and speaking

**88.** According to the new pattern of education, evaluation is a / an .......... process.

1) Bipolar 2) Tripolar

3) Unipolar 4) Automatic

**89.** A good text book of English should possess

1) Reading material 2) Pictures and illustrations

3) Cultural content 4) All of these

**90.** Which of the following is the base of remedial teaching?

1) Self-examination
2) Text book test
3) Diagnostic test
4) Aptitude test

## MATHEMATICS

**91.** కిందివాటిలో అకరణీయ సంఖ్యలు ఏవి?

1) $\sqrt{5}$ 2) $\sqrt{25}$ 3) $\sqrt{7}$ 4) $\sqrt{1.5}$

**92.** $12.3\overline{78}$ యొక్క వ్యవధి, అవధిల మధ్య తేడా?

1) 76 2) 78 3) 86 4) 2

**93.** శ్రీనగర్‌లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఉష్ణోగ్రత $10^{\circ}C$ ఉంది. ప్రతి గంటకు $2^{\circ}C$ చొప్పున తగ్గితే, ఎన్ని గంటల సమయంలో $0^{\circ}C$ కంటే $8^{\circ}C$ తక్కువగా ఉంటుంది?

1) ఉదయం 9 గం. 2) రాత్రి 9 గం. 3) ఉదయం 6 గం. 4) రాత్రి 6 గం.

**94.** 833843 ను 11తో నిశ్శేషంగా భాగించాలంటే ఆ సంఖ్యకు కలపాల్సింది?

1) 1 2) 2 3) 4 4) 0

**95.** $\frac{5}{8}, \frac{7}{12}, \frac{13}{16}, \frac{16}{29}, \frac{3}{4}$ లలో పెద్ద భిన్నం ఏది?

1) $\frac{16}{29}$ 2) $\frac{3}{4}$ 3) $\frac{13}{16}$ 4) $\frac{7}{12}$

**96.** ఒక క్రమ బహుభుజి భుజం పొడవు 3.5 సెం.మీ. దాని చుట్టుకొలత 17.5 సెం.మీ. అయితే బహుభుజి భుజాల సంఖ్య?

1) 10 2) 8 3) 6 4) 5

**97.** $\frac{x}{4}$ లో 16% ఎంత?

1) $\frac{x}{16}$ 2) $\frac{x}{64}$ 3) $\frac{x}{20}$ 4) $\frac{x}{25}$

**98.** 6 సంఖ్యల సగటు 12. అందులో 4 సంఖ్యల సగటు 10. అయితే మిగిలిన రెండు సంఖ్యల సగటు ఎంత?

1) 12 2) 14 3) 16 4) 18

**99.** 18 పుస్తకాలు కొన్నధర 20 పుస్తకాలు అమ్మిన ధరకి సమానమైతే నష్టశాతం?

1) 10 % 2) 20% 3) 5% 4) 15%

**100.** రూ. 12,500 అప్పుగా ఇస్తే 4 సంవత్సరాల్లో రూ. 15,500 అయితే బారువడ్డీ ప్రకారం వడ్డీరేటు?

1) 4% 2) 5% 3) 7% 4) 6%

**101.** ఒక తొట్టెలో $\frac{3}{5}$ వ వంతును 1 నిమిషంలో నింపితే, మిగిలిన భాగం నింపడానికి పట్టే సమయం?

1) 40 సె. 2) 40 ని. 3) 20 సె. 4) 20 ని.

**102.** రూ. 7,500 పై సంవత్సరానికి 4% వడ్డీ రేటుతో 2 సంవత్సరాలకు అయ్యే చక్రవడ్డీ?

1) రూ. 8,112 2) రూ. 602 3) రూ. 632 4) రూ. 612

**103.** ఒక ట్రెపీజియంలోని భుజాల మధ్య బిందువులు కలిపితే ఏర్పడేది?

1) దీర్ఘచతురస్రం 2) సమాంతర చతుర్భుజం
3) రాంబస్ 4) చతురస్రం

**104.** త్రిభుజ భుజాలకు, శీర్షాలకు సమాన దూరంలో ఉండేది వరుసగా

1) పరివృత్త కేంద్రం, అంతరవృత్త కేంద్రం
2) అంతరవృత్త కేంద్రం, పరివృత్త కేంద్రం
3) లంబ కేంద్రం, గురుత్వ కేంద్రం
4) గురుత్వ కేంద్రం, అంతరవృత్త కేంద్రం

**105.** రెండు సౌష్ఠవ రేఖలు లేనిది?

1) సమబాహు త్రిభుజం 2) రాంబస్
3) లంబకోణ సమద్విబాహు త్రిభుజం 4) అర్ధవృత్తం

**106.** ఒక గది పొడవు 4 మీ., వెడల్పు 3 మీ. అయితే గదిలో ఉంచగలిగే అతిపెద్ద కర్ర పొడవు?

1) 5 మీ. 2) 7 మీ. 3) 1 మీ. 4) 2 మీ.

**107.** ఒక ఘనం సంపూర్ణతల వైశాల్యం 24 చ.మీ. అయితే దాని భుజం?

1) 4 మీ. 2) 6 మీ. 3) 1 మీ. 4) 2 మీ.

**108.** అర్ధవృత్తం చుట్టుకొలత 18 చ.మీ. అయితే దాని వ్యాసం?

1) 22 సెం.మీ. 2) 35 సెం.మీ. 3) 7 సెం.మీ. 4) $3\frac{1}{2}$ సెం.మీ.

**109.** 12, 15, x, 19, 25, 44 దత్తాంశం సగటు 25 అయితే x విలువ?

1) 35 2) 45 3) 55 4) 65

**110.** ఘాత సమితిలోని మూలకాల సంఖ్య 1024 అయితే సమితిలో మూలకాలెన్ని?

1) 8 2) 10 3) 12 4) 24

**111.** కనిష్ఠ విలువ 3, వ్యాప్తి 22 అయితే గరిష్ఠ విలువ ఎంత?

1) 22 2) 25 3) 28 4) 19

**112.** $5^{x-3} = 1$ అయితే x = ........

1) 1 2) 3 3) 2 4) 4

**113.** $x^2 - x - 2 \div 4x^2 - 4 =$

1) $\frac{x}{x-2}$ 2) $\frac{4x}{x+1}$ 3) $\frac{x+1}{4x}$ 4) $\frac{x-2}{4(x-1)}$

**114.** రాంబస్ కర్ణాలు 14 సెం.మీ., 48 సెం.మీ. అయితే భుజం సెం.మీ.లలో

1) 100 సెం.మీ. 2) 50 సెం.మీ. 3) 25 సెం.మీ. 4) 10 సెం.మీ.

**115.** Mathematics అనే పదానికి మూలమైన mathematica అనే పదం కింది ఏ భాషకు చెందింది?

1) గ్రీకు 2) లాటిన్ 3) ఇటలీ 4) రోమన్

**116.** "Going beyond information given" అనే గ్రంథంలో నిర్మాణాత్మక సిద్ధాంతాన్ని సోదాహరణంగా వివరించిన విద్యావేత్త?

1) డేవిడ్ అనుబెల్ 2) సోక్రటీస్ 3) బ్రూనర్ 4) పియాజె

**117.** 1, 2 తరగతుల సంగ్రహణాత్మక మదింపులో మౌఖిక పరీక్షలకు ఎంత శాతం మార్కులు కేటాయించాలి?

1) 20% 2) 30% 3) 40% 4) 50%

**118.** గణిత పరికరాల పెట్టెలో ఉండే ఉపకరణాల సంఖ్య?

1) 7 2) 6 3) 8 4) 5

**119.** ప్రస్తుతం అమల్లో ఉన్న 1 నుంచి 5వ తరగతి వరకు గల గణిత పాఠ్య పుస్తకాల్లోని 'ఆలోచించండి – చర్చించండి' అనే అభ్యాసాన్ని ఒక ఉపాధ్యాయుడిగా మీరు ఎలా నిర్వహిస్తారు?

1) మొత్తం తరగతిగది కృత్యం 2) జట్టు కృత్యం

3) వ్యక్తిగత కృత్యం 4) ఏ కృత్యంగానైనా

**120.** ఒక సమస్యను సాధించడానికి సరైన పద్ధతిని ఎన్నుకున్న నిహాల్ అనే విద్యార్థిలో నెరవేరిన విద్యాప్రమాణం ఏది?

1) సమస్యా సాధన 2) కారణాలు – నిరూపణలు

3) వ్యక్తపరచడం 4) అనుసంధానం

## SCIENCE CONTENT & METHODS

**121.** వడదెబ్బకు చేయాల్సిన ప్రథమ చికిత్స ఏది?

1) శరీరాన్ని తడిబట్టతో తుడవడం 2) చల్లటి నీరు తాగించడం

3) పండ్ల రసాలు ఇవ్వడం 4) ఉప్పు తినిపించడం

**122.** మానవ శరీరంలో సుమారు ఎన్నో వంతు నీరు ఉంటుంది?

1) $\frac{3}{4}$ వ 2) $\frac{2}{3}$ వ 3) $\frac{4}{5}$ వ 4) $\frac{4}{3}$ వ

**123.** ఎడారి మొక్కలను ........ అంటారు?

1) జీరోఫైట్స్ 2) జీవం ఉన్న రాళ్లు

3) తక్కువ నీటిలో పెరిగే మొక్కలు 4) అన్నీ

**124.** శరీరంలో అధికంగా ఉండే కొవ్వు కింది ఏ కణాల్లో నిల్వ ఉంటుంది?

1) గుండె 2) చర్మ కణాలు

3) పిత్తాశయం 4) అడిపోస్ కణజాలం

**125.** దాదాపు 8 కి.మీ. దూరం నుంచి వాసన చూసి ఆహారాన్ని పసికట్టేది?

1) గద్ద 2) గబ్బిలం 3) షార్క్‌చేప 4) తాబేలు

**126.** కంటి లోపల ఉన్న కక్ష?

1) నేత్రోదక కక్ష 2) కాచవత్ కక్ష 3) తర్పక కక్ష 4) శుక్ల కక్ష

**127.** నీటిని ఏర్పరచడానికి హైడ్రోజన్, ఆక్సిజన్ సంయోగం చెందే నిష్పత్తిని ఏమంటారు?

1) నీటి లక్షణం 2) నీటి సంఘటనం

3) ఆయతన సంఘటనం 4) నీటి విఘటనం

**128.** రెండు వాలు దర్పణాల మధ్య కోణం $60^\circ$ అయితే వాటి మధ్య ఏర్పడే ప్రతిబింబాల సంఖ్య?

1) 7 2) 3 3) 11 4) 5

**129.** స్వేచ్ఛగా పైకి విసిరిన వస్తువు .......... తో ప్రయాణిస్తుంది?

1) ద్రవ్యరాశి 2) బలం 3) త్వరణం 4) రుణ త్వరణం

**130.** గాజు బల్బు ఏయే వాయువులతో నిండి ఉంటుంది?

1) ఆక్సిజన్, నియాన్ 2) హీలియం, నియాన్

3) హీలియం, ఆర్గాన్ 4) ఏదీకాదు

**131.** కఠిన జలంలో రుణ అయాన్‌లను ........తో తొలగిస్తారు?

1) $H^+$ 2) $H^-$ 3) $OH^-$ 4) $OH^+$

**132.** కుళ్లిన కోడిగుడ్డు వాసన కలిగి ఉండే వాయువు?

1) ఆక్సిజన్ 2) హైడ్రోజన్ సల్ఫైడ్ 3) హీలియం 4) నియాన్

**133.** 'విజ్ఞాన శాస్త్రం మనం ఎలా ఉండాలో నేర్పే రాశి' అని పేర్కొన్నది?

1) ఎ.డబ్ల్యు. గ్రీన్ 2) ఆర్. హెచ్. మెక్ ఆర్థర్

3) ఐన్‌స్టీన్ 4) కార్ల్ పియర్సన్

**134.** 'రూబ్రిక్స్' అనేవి

1) ఒక రకమైన బోధనాభ్యసనోపకరణాలు

2) ఒక రకమైన మదింపు సాధనాలు

3) ఉపాధ్యాయుడి పరిశీలన పత్రాలు

4) విద్యార్థి తయారు చేసే పజిల్స్

**135.** రాజీవ్ గాంధీ ప్రాథమిక శిక్షా మిషన్ ఆధ్వర్యంలో 'ప్రశిక' కార్యక్రమాన్ని కింది ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు?

1) కర్ణాటక 2) మధ్యప్రదేశ్ 3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

## SOCIAL STUDIES CONTENT & METHODS

**136.** కిందివారిలో రాజ్యాంగ ముసాయిదా కమిటీలో సభ్యులు కానివారు ఎవరు?

1) గోపాలస్వామి అయ్యంగార్ 2) అల్లాడి కృష్ణస్వామి అయ్యంగార్

3) సయ్యద్ మహ్మద్ సాదుల్లా 4) హెచ్.సి. ముఖర్జీ

**137.** బాలల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తోన్న టోల్ ఫ్రీ నెంబర్ ఏది?

1) 18004253525 2) 18003254255

3) 18004235255 4) 180032542525

**138.** 2011 దేశ జనగణనను అనుసరించి దేశంలో అత్యధిక, అత్యల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రాలు వరుసగా ........

1) అరుణాచల్‌ప్రదేశ్, బిహార్ 2) బిహార్, అరుణాచల్‌ప్రదేశ్

3) పశ్చిమ్ బంగ, సిక్కిం 4) తమిళనాడు, అసోం

**139.** సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ సైన్యాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) బాంకాక్ 2) సింగపూర్ 3) దిల్లీ 4) జపాన్

**140.** 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల్లో ఓటుహక్కు ఉపయోగించుకున్న ఓటర్ల శాతం?

1) 48% 2) 46% 3) 55% 4) 58%

**141.** రసూల్ అనే వ్యక్తి శరీర పదార్థ సూచిక 27గా నమోదైంది. అయితే అతడి పోషకాహార స్థాయికి సంబంధించి కిందివిధంగా వ్యాఖ్యానించవచ్చు?

1) పోషకాహార లోపం ఉంది

2) అవసరమైనంత పోషకాహారం అందుతోంది

3) ఊబకాయం ఉంది

4) ఊబకాయం లేదు

**142.** కింది ఏ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించారు?

1) 84వ రాజ్యాంగ సవరణ 2001 2) 86వ రాజ్యాంగ సవరణ 2002

3) 89వ రాజ్యాంగ సవరణ 2003 4) 91వ రాజ్యాంగ సవరణ 2004

**143.** 1929లో చేసిన శారదా చట్టం ప్రకారం కనీస వివాహ వయసు ఎంత?

1) 21 సంవత్సరాలు 2) 18 సంవత్సరాలు

3) 16 సంవత్సరాలు 4) 14 సంవత్సరాలు

**144.** WALTA చట్టం ప్రకారం వర్షపు నీటి పరిరక్షణ, చెట్లు నాటడం అనే బాధ్యతలు ఏ ప్రభుత్వ శాఖ పరిధిలోకి వస్తాయి?

1) భూగర్భ వనరుల శాఖ

2) గనుల శాఖ

3) అటవీ శాఖ

4) మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధి శాఖ

**145.** భారతదేశంలో మొదటి వార్తాపత్రిక అయిన 'బెంగాల్ గెజిట్' ఎక్కడి నుంచి ప్రచురితమైంది?

1) బొంబాయి 2) కలకత్తా 3) ఢిల్లీ 4) హైదరాబాద్

**146.** కింది ఏ నాట్యంలో ఒక్కరు మాత్రమే పాల్గొంటారు?

1) ధింసా 2) గుస్సాడి 3) సదిర్ 4) కురవంజి

**147.** క్రికెట్‌లో మొదటి ఒక రోజు అంతర్జాతీయ పోటీ కింది ఏ దేశాల జట్ల మధ్య జరిగింది?

1) దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా 2) న్యూజిలాండ్, వెస్టిండీస్

3) ఇంగ్లండ్, ఆస్ట్రేలియా 4) శ్రీలంక, ఇంగ్లండ్

**148.** సాంఘిక శాస్త్రం 'సమాజాన్ని' అధ్యయనం చేస్తుందని నిర్వచించినవారు?

1) జాన్ వి.మైకెల్స్ 2) జేమ్స్ హెమ్మింగ్స్

3) జె.ఎఫ్. ఫారెస్టర్ 4) వెస్లీ, రాన్‌స్కి

**149.** సాంఘికశాస్త్ర వ్యవస్థీకరణ ఉపగమాల్లో భాగమైన క్రమబద్ధ శిక్షణ ఉపగమాన్ని మొదటిసారి ఉపయోగించినవారు?

1) జాన్ పియాజె 2) బ్రూనర్ 3) అసు, బెల్స్ 4) వైగోట్‌స్కీ

**150.** నిరంతర సమగ్ర మూల్యాంకనం కింది ఏ విద్యా సంవత్సరం నుంచి అమలవుతోంది?

1) 2011 – 12 2) 2012 – 13 3) 2013 – 14 4) 2014 – 15

## జవాబులు

1-4; 2-1; 3-3; 4-1; 5-4; 6-3; 7-4; 8-2; 9-2; 10-3; 11-4; 12-2; 13-4; 14-4; 15-2; 16-3; 17-3; 18-1; 19-2; 20-4; 21-3; 22-3; 23-2; 24-4; 25-1; 26-2; 27-2; 28-3; 29-3; 30-3; 31-2; 32-1; 33-4; 34-4; 35-3; 36-3; 37-1; 38-3; 39-4; 40-3; 41-3; 42-4; 43-1; 44-3; 45-2; 46-1; 47-4; 48-2; 49-3; 50-4; 51-2; 52-3; 53-3; 54-4; 55-3; 56-1; 57-4; 58-1; 59-4; 60-1; 61-3; 62-1; 63-4; 64-1; 65-1; 66-4; 67-1; 68-2; 69-4; 70-1; 71-3; 72-1; 73-3; 74-2; 75-1; 76-4; 77-1; 78-2; 79-2; 80-1; 81-4; 82-3; 83-2; 84-4; 85-1; 86-2; 87-4; 88-2; 89-4; 90-3; 91-2; 92-1; 93-2; 94-1; 95-3; 96-4; 97-4; 98-3; 99-1; 100-4; 101-1; 102-2; 103-2; 104-2; 105-4; 106-1; 107-4; 108-3; 109-1; 110-2; 111-2; 112-2; 113-4; 114-3; 115-2; 116-3; 117-3; 118-1; 119-2; 120-1; 121-1; 122-2; 123-1; 124-4; 125-3; 126-2; 127-2; 128-4; 129-4; 130-3; 131-1; 132-2; 133-3; 134-2; 135-2; 136-4; 137-1; 138-2; 139-2; 140-2; 141-3; 142-2; 143-4; 144-4; 145-2; 146-3; 147-3; 148-3; 149-1; 150-2.

**(ఈ ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞా స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net

www.eenadupratibha.net